క్లుప్తంగా

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రిన్సిపాల్

దేవరకొండ: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని దేవరకొండ మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఆశీర్వాదం కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీసీయూఎస్)ఆధ్వర్యంలో యూత్ ఫర్ సేవా సహకారంతో బుధవారం పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎమ్ఎస్ మెటీరియల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, అంకం శ్రీనివాస్, సైదులు, రేణికుంట్ల రాజశేఖర్, తదితరులున్నారు.

హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలు



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

త్రిపురారం : తమ హక్కుల సాధనకు బీసీలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని బీసీ సంఘం నేతలు విష్ణు కుమార్, జంగిలి శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ నెల 3వ తేదీన మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్‌లో బీసీ సంఘం సభ్యులు బీసీ గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీల దమాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. జీఓ 29ని వెంటనే రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో దూళిపాల రామచంద్రయ్య, చింతకాయల యాదయ్య, అంజి పాల్గొన్నారు.

యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



రమావత్ కృష్ణ, అధ్యక్షుడు



గోలి కృష్ణ, ప్రధాన కార్యదర్శి

పెద్దవూర: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం మండల మహాసభ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తుంగతుర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఎస్‌జీటీ ఉపాధ్యాయుడు రమావత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా పిన్నవూర పీఎస్ ఎస్‌జీటీ గోలి కృష్ణ, ఉపాధ్యక్షులుగా పి.బ్యూలా(పీఎస్ పెద్దవూర, ఎస్‌జీటీ), ఎం.వెంకన్న(జీపీఎస్ హిల్‌కాలనీ), కోశాధికారిగా శ్రీదేవి(జెడ్పీహెచ్ఎస్, చలకుర్తి)లు ఎన్నికయ్యారు.

గుర్రంపోడు ఎస్ఐగా మధు బాధ్యతలు స్వీకరణ



గుర్రంపోడు : గుర్రంపోడు ఎస్ఐగా పి.మధు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నల్లగొండ వీఆర్ నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. బాధ్యతల నిర్వహణలో సహకరించాలని ఎస్ఐ సిబ్బందిని కోరారు.

పౌర హక్కులకు భంగం కలిగించొద్దు



సమావేశంలో పాల్గొన్న అధికారులు

కొండమల్లేపల్లి : పౌర హక్కులకు భంగం కలిగించొద్దని తహసీల్దార్ కార్యాలయ ఆర్ఐ శ్యాంసుద్దర్‌రెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి పట్టణం దేవరకొండ రోడ్డులోని ఎస్సీ కాలనీలో బుధవారం సిబ్బంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో పౌర హక్కుల అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుల వివక్షకు సంబంధించిన పౌర హక్కులకు విఘాతం కలిగించే ఏవైనా అంశాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ సిరాజ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

నీలగిరిలో భారీ వర్షం

నల్లగొండ టూటౌన్: నీలగిరి పట్టణంలో బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో ప్రజా రవాణా స్తంభించింది. భారీ వర్షం రావడంతో పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని శివాజీనగర్, పానగల్ రోడ్డు, అవుట్‌డోర్ స్టేడియం, ప్రకాశం బజార్, శాంతినగర్, చైతన్యపురి కాలనీ, హిమగిరి కాలనీ, ఆర్టీసీ కాలనీ, పద్మావతి కాలనీ, రామగిరి రోడ్డు, ఆర్పీరోడ్డు తదితర లోతట్టు ప్రాంతాల్లో భారీగా వర్షపు నీరు చేరింది.

● దీపావళి సందడి



మిర్యాలగూడలో టపాసులు కొనుగోలు చేస్తున్న పట్టణవాసులు



మిర్యాలగూడలో ప్రమిదలు కొనుగోలు చేస్తున్న మహిళలు



హాలియాలో అమ్మకానికి పెట్టిన ప్రమిదలు



హాలియాలోని సాగర్ రోడ్డులో వెలసిన దుకాణాలు

దీపావళి పండుగ సందర్భంగా కొనుగోలుదారులతో మార్కెట్లలో సందడి నెలకొంది. వెలుగు పంచే దీపావళిని ఆనందంగా జరుపుకునేందుకు మిర్యాలగూడ, హాలియా మున్సిపాలిటీల ప్రజలు సిద్ధమయ్యారు. ఆయా పట్టణాల్లో ఏర్పాటు చేసిన దుకాణాల్లో టపాసులు, ప్రమీదలు, పూల అమ్మకాలు జోరందుకున్నాయి. పట్టణంలో వ్యాపారులు పెద్ద ఎత్తున అమ్మకం కేంద్రాలు ఏర్పాటు చేయడంతో అంతటా దీపావళి సందడి కనిపిస్తోంది.

– మిర్యాలగూడ, హాలియా

ప్రతి గీత కార్మికుడికి సేఫ్టీ కిట్ అందజేస్తాం

● ఎమ్మెల్యే బాలునాయక్



కాటమయ్య కిట్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ: దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని ప్రతి గీత కార్మికుడికి విడతల వారీగా కాటమయ్య కిట్(సేఫ్టీ కిట్) అందజేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు.బుధవారం పట్టణంలోని మార్కెట్‌యార్డులో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన గీత కార్మికులకు ఆయన సేఫ్టీ కిట్లను అందజేసి మాట్లాడారు.నియోజకవర్గానికి తొలి విడతలో వంద కిట్లు మంజూరైనట్లు తెలిపారు.గీత కార్మికులకు ప్రభుత్వ పక్షాన పెన్షన్లు, ప్రమాదాల సమయంలో పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆలంపల్లి నర్సింహ్మా,మార్కెట్ ఛైర్మన్ జమునామాధవరెడ్డి,సిరాజ్‌ఖాన్,పల్లా నర్సింహ్మారెడ్డి, జాల నర్సింహ్మారెడ్డి, వేణుధ ర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, నల్లగాసుజాన్‌యాదవ్, సురేష్‌గౌడ్, పవన్‌కుమార్, తదితరులున్నారు.

నీటి సరఫరాలో నిర్లక్ష్యం వహించొద్దు



సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న అధికారులు

త్రిపురారం : గ్రామాల్లో మంచి నీటి సరఫరాలో నిర్లక్ష్యం ఉండరాదని త్రిపురారం ఎంపీడీఓ విజయకుమారి, నిడమనూరు ఎంపీడీఓ వెంకటేశం అన్నారు. బుధవారం త్రిపురారం, నిడమనూరు మండల కేంద్రాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో గ్రామీణ మంచి నీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా హ్యాండ్ పంప్ రిపేర్‌పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భగీరథ అధికారులు పాల్గొన్నారు.

‘బీసీ గర్జన’ను జయప్రదం చేయాలని ర్యాలీ



మిర్యాలగూడలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీసీ సంఘాల నాయకులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడలో నవంబరు 3న జరిగే బీసీ గర్జన సభను విజయవంతం చేయాలని కోరుతూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతతంగా జరిగే బీసీ గర్జన సభకు బీసీలందరూ తరలిరావాలన్నారు. గర్జనకు ఎమ్మెల్సీ తిన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, మేకపోతుల నరేందర్ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు. ర్యాలీలో బీసీ జేఏసీ నేత కోల సైదులు, సరికొండ రామకృష్ణంరాజు, పోగులు సైదులు, కర్నాటి శివరామకృష్ణ, సింగు రాంబాబు, మహేష్ గౌడ్, మురళి, పున్నా రాములు, బంటు కవిత, చిలుకూరి శ్యాం, మురళియాదవ్, శిరసనగండ్ల ఈశ్వరాచారి, దుర్గయ్య, తిరుమలగిరి అంజి, ప్రవీణ్, నవీన్, యశ్వంత్, సురేష్, జయరాజు, గంగాధర్, రవి, ఇంద్రాచారి, నరేష్ తదితరులున్నారు.

ధరలను అదుపు చేయడంలో కేంద్రం విఫలం

● సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



వింజమూరులో మాట్లాడుతున్న సుధాకర్ రెడ్డి

చింతపల్లి: ధరలను అదుపు చేయడంలో మోదీ ప్రభుత్వం విఫలం చెందిందని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వింజమూరు గ్రామంలో జరిగిన గ్రామ శాఖ మహాసభకుధాయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. ప్రపంచ మార్కెట్లో డీజిల్ పెట్రోల్ గ్యాస్ క్రూడాయిల్ ధరలు తగ్గినా భారతదేశంలో తగ్గించడం లేదన్నారు. మోదీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రభుత్వ రంగ సంస్థలు మూతబడుతూ నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతుందని ఆందోళనవ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం కారణంగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో జిల్లా ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరిగిందని తెలిపారు. మహాసభలో నాయకులు నారి ఐలయ్య, కంబాలపల్లి ఆనంద్, ఉడుగుండ్ల రాములు, పోలే యాదయ్య, పెద్దయ్య,జంగయ్య ,అమృత చారి, బ్రహ్మం పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పోరాటంతోనే చార్జీల పెంపు నిలిపివేత




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ: బీఆర్‌ఎస్ పార్టీ పోరాటంతోనే తెలంగాణలో విద్యుత్ చార్జీల పెంపు నిలిచినట్లు దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం విద్యుత్ చార్జీల పెంపును ఆపినందుకు బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన పది నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18వేల 500కోట్ల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలను ప్రభుత్వం చేస్తే ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్‌ఎస్ పార్టీ చార్జీల పెంపును అడ్డుకుందని తెలిపారు. పేదలపై విద్యుత్ చార్జీల భారాన్ని మోపితే ఉద్యమం తప్పదని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీవీఎన్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రవికుమార్, జానిబాబా, వేముల రాజు, చంద్రమౌళి, ఏసేబు, రాములు, తదితరులున్నారు.

కేతావత్ లక్ష్మా మృతి బాధాకరం

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలోని కేతేపల్లి గ్రామానికి చెందిన కేతావత్ లక్ష్మా మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం కేతేపల్లి గ్రామంలో లక్ష్మా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన నకిరేకంటి బుచ్చమ్మ మృతి చెందడంతో ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, పల్సా వెంకటయ్య, ఆరెకంటి రాములు, రవీందర్‌నాయక్ తదితరులున్నారు.

క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందన



క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, పీఈటీలు

నాగార్జునసాగర్: మహాత్మాజ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాల ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అనంతారంలో గత నెల 27 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాపోటీల్లో నాగార్జునసాగర్ బీసీ గురుకుల విద్యాలయం విద్యార్థులు ప్రతిభ చూపారని ప్రినిపాల్ రాజశేఖర్ తెలిపారు. ఆ విద్యార్థులను బుధవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజశేఖర్, పీడీ జ్యోతి,ఎస్కార్ట్ శ్రీనివాస్,పీఈటీ నర్సింహ అభినందించారు. 100మీటర్ల పరుగులో ప్రేమ్‌కుమార్, 800మీటర్లు,1500మీటర్ల పరుగుపందెంలో జె.సాయి, 3కె విభాగంలో నందకిషోర్ .హైజంప్‌లో శ్రీకాంత్, భరత్ డిస్కస్‌త్రో, చెస్, మార్చిఫాస్ట్‌లో సిద్ధు, అండర్–14 విభాగంలో 100,200 మీటర్ల పరుగులో చరణ్ ప్రతిభ చూపి పతకాలు సాధించారని ప్రినిపాల్ తెలిపారు.

ప్రమాదం అని తెలిసినా.. తప్పని ఆటో ప్రయాణం



ఆటోటాప్‌పై కూర్చొని వెళ్తున్న కూలీలు

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలంలో కూలీల ప్రయాణం ప్రమాదకరంగా మారింది. పత్తితీత సమయం కావడంతో మండలానికి చుట్టుపక్కల ఉన్న త్రిపురారం, మాటూరు, రాగడప, నేతాపురం, రాజారం, రెగులగడ్డ తదితర ప్రాంతాల నుంచి నిత్యం కూలీలు వస్తున్నారు. ఆటోల్లో కెపాసిటీకి మించి కూలీలను పుట్‌పాత్‌లు, టాప్‌పైనా ఎక్కిస్తున్నారు. అదే విధంగా ఆటోకు రెండు వైపుల వేలాడుకుంటూ కూలీలు వెళ్తుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల అడవిదేవులపల్లి ఎస్ఐ శేఖర్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు, కూలీలకు కౌన్సిలింగ్ ఇచ్చిన కూడా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రమాదకర ప్రయాణంపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంటింటి సర్వే పక్కాగా నిర్వహించాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠీ
● కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లకు శిక్షణ





గుర్రంపోడు : ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ త్రిపాఠీ, డిండిలో..

గుర్రంపోడు, డిండి : సమగ్ర ఇంటింటి సర్వేను ఎన్యుమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ ఆదేశించారు. గుర్రంపోడు, డిండి మండలాల్లో ఎన్యుమరేటర్లకు కుటుంబ సర్వేపై బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. శిక్షణలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా సందేహాలను నివృత్తి చేసుకుని పక్కాగా క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి పొందే లబ్ధి కొరకు మాత్రమే సర్వే చేస్తున్నామని ప్రజలకు తెలియజేస్తూ వివరాలను సేకరించాలన్నారు. సర్వేలో పొరపాట్లకు తావుండొద్దని అన్నారు. 175 ఇండ్లు దాటితే నూతనంగా ఎన్యుమరేటర్‌ను నియమించాలన్నారు. సర్వేకు ప్రజలందరూ సహకరించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, తహసీల్దార్లు ఆంజనేయులు, కిరణ్, ఎంపీడీఓలు వెంకన్న, మంజుల, గుర్రంపోడు మండల వ్యవసాయాధికారి కె.మాధవరెడ్డి, డిండి డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్, ముస్తఫా, శ్యామ్‌నాయక్, జయరాజు, జంగయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా నిర్వహించాలి



అధికారులకు సూచనలు చేస్తున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్

వేములపల్లి: రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుంచి చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ అమిత్‌నారాయణ్ అన్నారు. బుధవారం వేములపల్లి, మాడ్గులపల్లి మండల కేంద్రాల్లోని రైతువేదికలో ఎన్యుమరేటర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ గ్రామాల్లో కేటాయించిన ఇంటింటికీ వెళ్లి ఫారాల్లో ఉన్న 75రకాల ప్రశ్నలకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి అందులో పొందుపర్చాలన్నారు. ఈ సర్వే ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ అంశాలను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం వేములపల్లి తహసీల్దార్ సాదత్ పదవీ విరమణ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వేములపల్లి మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో శారదాదేవి, తహసీల్దార్ సాదత్, ఎంఈఓ బాలా జీనాయక్, డీటీ కోటేశ్వరి, ఆర్ఐ స్పందన ఉన్నారు.

ఉత్తమ సేవకులకే ప్రజల్లో గుర్తింపు

కొండమల్లేపల్లి : ప్రభుత్వ అధికారులు ఉత్తమమైన సేవలు అందించినప్పుడు ప్రజల్లో మంచి గుర్తింపు పొందుతారని మాజీ ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న చకిలం వెంకట నరసింహారావు దంపతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను ప్రశంసించారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు బాలరాజు రెడ్డి, రాంరెడ్డి, డానియల్, ఎస్ఆర్‌కె శర్మ, పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు సతీష్, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.



నరసింహారావును సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ

సమగ్ర కుల గణనపై విస్తృత ప్రచారం చేయాలి



మిర్యాలగూడలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో అభివాదం చేస్తున్న కుల సంఘాల నేతలు

మిర్యాలగూడ టౌన్ : సమగ్ర కుల గణన సర్వేపై అధికారులు విస్తృత ప్రచారం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కోరారు. బుధవారం స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో జరిగిన వివిధ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ కమిషన్ శాస్త్రీయంగా సర్వే నిర్వహించి ఆదర్శంగా నిలువాలన్నారు. సమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావు, గుండు శ్రీరాములు, కంచి సత్యనారాయణ, జ్వాల వెంకటేశ్వర్లు, తిరందాసు వేణుగోపాల్, దుర్గయ్య, రామనరసయ్య, పందిరి వేణు, చిమట ఎర్రన్న, మహేష్ గౌడ్, శంకర్, వెంకట్. పోగుల సైదులు, నాగభూషణం, భీమరాజు, నరేందర్. సావిత్రి ఉరిబండి శ్రీనివాస్, ఘధుసూదన్, నరేష్, శేఖర్ తదితరులున్నారు.

ఇంటింటి కుటుంబ సర్వేలో పొరపాట్లకు తావుండొద్దు





మిర్యాలగూడ : మాట్లాడుతున్న తహసీల్దారు హరిబాబు, శిక్షణకు హాజరైన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు

మిర్యాలగూడ టౌన్ : ఇంటింటి కుటుంబ సర్వేలో పొరపాట్లకు తావుండొద్దని తహసీల్దారు హరిబాబు, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన కుల గణన ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవంబరు 6వ తేదీ నుంచి సమగ్ర కుల గణనను చేపడుతుందని పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఎన్యూరేటర్లు జాగ్రత్తగా సర్వే చేయాలన్నారు. మున్సిపాలిటీలో సుమారు 25 వేలకుపైగా గృహాలు ఉన్నందునందున ఇంటింటి సర్వే చేపట్టేందుకు 48 వార్డులకు ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లను 290 మందిని నియమించినట్లు తెలిపారు. స్పెషల్ ఆఫీసర్, ఏడిఏ దేవ్‌సింగ్, ఎంఈవో బాలునాయక్, టీపీఓ సోమయ్య, టీపీఎస్ అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, టీఎంసీ బక్కయ్య, ట్రైనర్లు జాఫర్ అలీ, సాంబయ్య, జ్ఞానేశ్వరీ, దయాకర్‌రెడ్డి, హుసెన్, హనుమాన్ ప్రసాద్, కల్పన తదితరులున్నారు.

ఎన్యుమరేటర్లకు శిక్షణ



కొండమల్లేపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

కొండమల్లేపల్లి : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ బాలరాజురెడ్డి సూచించారు. బుధవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయేందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్‌కుమార్, ఎంపీఎస్ఓ వేణు, ఏపీఎం బి.శ్రీనివాస్, ఏపీఓ రామచంద్రనాయక్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

సర్వేకు సహకరించాలి



చింతపల్లి : మాట్లాడుతున్న అధికారి ద్వారక్

చింతపల్లి: గ్రామాల్లో ప్రభుత్వం నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని మండల ప్రత్యేక అధికారి ద్వారక్ కోరారు.బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి అధికారులకు నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన హాజరై మాట్లాడారు. నవంబర్ ఐదు నుంచి 13 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు అధికారులకు అందుబాటులో ఉండి పూర్తిస్థాయి సమాచారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాకాంత్ శర్మ, ఎంపీడీఓ సుజాత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి నియోజకవర్గ పాఠశాలల స్థాయి కబడ్డీ పోటీలు



మాట్లాడుతున్న పూర్వ విద్యార్థులు

హాలియా : జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు ప్రథమ వర్ధంతి సందర్భంగా శుక్రవారం హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాగార్జున సాగర్ నియోజకవర్గ స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు జరుగుతాయని పూర్వ విద్యార్థులు తెలిపారు. బుధవారం హాలియా పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగినర పూర్వ విద్యార్థుల సమావేశంలో పలువురు మాట్లాడారు. ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దిన ఉత్తమ గురువు రామానుజాచార్యులని ఆయన సేవలను కొనియాడారు. బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ సీఎల్పీనేత కుందూరు జానారెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్ జలీల్, షరీఫ్, మలిగిరెడ్డి నాగిరెడ్డి, అనుముల మండల పీడీ, పీఈటీలు వెంకట్రామి రెడ్డి, యడవెల్లి రాంబాబు, రవి, గిరి, మాంగ్య, సురేష్, నరేష్, రాము తదితరులు ఉన్నారు.